శుభమస్తు ॐ అవిఘ్నమస్తు

# సాయిబాబా సన్నుతి

**(నాలుగు పూటల ఆరతి పాటలు)**




రచన మరియు సేకరణ :

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
**M.Tech.**




## ముందుమాట

ప్రియమైన సాయి భక్తులారా!

సాయిబాబాకు ప్రతిదినం నాలుగు పర్యాయములు హారతిచ్చి ప్రార్థించే సంప్రదాయం మనకు తెలుసు. కాని అంత సుదీర్ఘమైన ప్రార్థన అంతసేపు చేయలేక, చేయలేనందుకు బాధపడే వారికోసమే ఈ నా ప్రయత్నం.

సాయికి కాకడ ఆరతి, మధ్యాహ్న ఆరతి, ధూప్ ఆరతి, శేజ్ ఆరతి ఇచ్చేసమయాల్లో ఇందులో చెప్పిన విధంగా ఆయా ప్రార్థనలు చేస్తే (పరిపూర్ణ భక్తితో) సరిపోతుంది. దీపారాధన చేయలేనివారు ఎలెక్ట్రిక్ దీపం వెలిగించినా పర్వాలేదు. హారతి కర్పూరం ఉంటే మంచిది. లేకపోయినా కాండిల్ వెలిగించండి. తప్పులేదు. భక్తిలేని సాయికీర్తన పదిగంటలు చేసినా ఫలితం సున్నా. నా ఇతర రచనలు కూడ, వివిధ భగవన్నామ సంకీర్తనలు, భగవంతుని గాధలు. అవి అన్నీ www.geetadeeksha.com అనే వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి, చదవండి.

ఓం సాయి కృపా కటాక్ష ప్రాప్తిరస్తు.



**కాకడ ఆరతి ఉ॥ 5-15 ని.లకు**

## ప్రార్థన

కం॥ శ్రీ గణనాధుని గొల్చెద
వేగమె ప్రార్థించి నేడవిఘ్నము కొరకున్
ఆగమ వేద్యుని నమ్ముచు
నే గజముఖ వరదుకిత్తు నీరాజనముల్

ఆ.వె॥ సాయినాధు గొలువ సాయమై జతజేరు,
సాయి చింత బ్రతుక జ్ఞాన మొసగు
సాయి బోధ జేసె శ్రద్ధ సబూరినిన్
సాయిమించు గురువు జగతి గలడె?

శా॥ ఏ పేరైనను సూర్యకాంతి ఒకటే
ఈ పృధ్వి దీప్తించగా
ఏపేరైనను వానజల్లు ఒకటే ఈయన్
సదా భుక్తినిన్
ఏ పేరైనను ప్రార్థనంటె ఒకటే ఈశున్
మదిన్ గొల్వగా
ఏ పేరైనను మోక్షదాత ఒకడే ఈయంగ
సన్ముక్తినిన్



చం॥ కొలిచెద నే త్రిమూర్తులను కూడగ వారలు
ముద్దు భామలన్
నిలుపగ ధర్మ మార్గమున నే నుతియించెద
దేవతాళినిన్
అల రఘు రామచంద్రు జతయైన మహీజను
మారుతాత్మజున్
పలుకుచు నన్ను బ్రోవమని ప్రార్థన జేసెద
సాయినాధునిన్

ఉ॥ సాయిని మించు వారెవరు చక్కగ జూచిన
ముజ్జగాల ఆ
సాయిని నమ్మినన్ యముని సమ్మెట పోటులు
తప్పు నిక్కమౌ
సాయికి భక్తులౌ యెడల సాయము నీయును
శంకలేదురా
సాయికి చాచి నీకరము జాలిగ వేడర
నిన్ను బ్రోవగా

రాగం : భూపాలం

మేలుకో షిర్డీ నివాస మేటి సుగుణ యోగీశా
మేలుకోవే మాపాలి మించిన నిధానమా ॥మేలుకో॥

కరుణ, మమ్ము ఏలి ఘనమైన మహిమచేత
సరియైన దారిజూపు సద్గురువా
అరయ భక్తులకు ద్వారకామాయిలోన
మురియు వరాలిచ్చే మూల పురుషా ॥మేలుకో॥

తలచి నిన్ను మేము ధన్యులయితిమో దేవా
నిలచీ రక్షించేటి నిర్గుణుడ
చెలగీ షిరిదిలోన శ్యామా వంటి భక్తులనే
మెలకువ కాపాడేటి మేటి దాతా ॥మేలుకో॥

(అన్నమయ్య స్ఫూర్తితో)



మధ్యాహ్నపు ఆరతి (12.00 గంటలకు)

# సాయిబాబా చాలీసా

రచన : ముదిగొండ సుబ్బమ్మ
"పాహిరామ ప్రభో" అనే రామదాసు కీర్తన వలె పాడవచ్చు

1. సాయినాథ ప్రభో సాయినాథప్రభో
సాయి శిరిడివాస సాయినాథ ప్రభో ॥సాయి॥
2. శరణన్న వారిని కరుణింతువనివింటి
నన్ను కాపాడుమా శిరిడివాస ప్రభో ॥సాయి॥
3. ముదుపులను ఇత్తుమో ఓ సాయినాథా
ఇడుములను బాపుమో శిరిడినాథ ప్రభో ॥సాయి॥
4. గండాలు బాపేటి సాయినాథ ప్రభో
మా రక్షకుడ వీవె శిరిడినాథా ప్రభో ॥సాయి॥
5. ఎందరో భక్తులు నీకు గలరుగాని
మాకునీవొక్కడివె శిరిడినాథ ప్రభో ॥సాయి॥
6. నువు ఊరకున్నను మరియెవరొ దెల్పుమా
నీవె మాప్రాపనుచు, నమ్మికుంటిమి ప్రభు ॥సాయి॥
7. బరువు బాధ్యతలని, తలవొద్దు ఓ సాయి
నీవారమనిదలచి,చేదుకో ఓ ప్రభు ॥సాయి॥



8. ఈనరక కూపమున, నేనిల్వలేనయా
చేయూతనాకిచ్చి, చేర్చుకో ఓ ప్రభు ॥సాయి॥
9. లేములను తొలగించి సిరులనూ గల్పించు
కల్పవృక్షమువలెన్ ఆదుకొమ్మోప్రభు ॥సాయి॥
10. వింతలను జూపుమో ఓ శిరిడినాథ మా
చింతలను బాపుమో సాయినాథా ప్రభో ॥సాయి॥
11. నిను నమ్మితేచాలు భవ బంధములు దొలుగు
కరతలామలకమై ముక్తి కల్గున్ ప్రభు ॥సాయి॥
12. నీ మహిమ యెరుగని మానవాధములెల్ల
నరక కూపమునందు పడుదురు ఓప్రభు ॥సాయి॥
13. భక్త వత్సలుడని బిరుదుగలదు నీకు
అది నిజము సేయుమో శిరిడినాథ ప్రభు ॥సాయి॥
14. మా అండ నీవని నీదండ జేరితిమి
మమ్ము వదలకుమయ్య శిరిడినాథా ప్రభో॥సాయి॥
15. ఇష్టములు దీర్చుమో ఓ సాయి నాథా
మా కష్టములు బాపుమో షిరిదినాథప్రభో ॥సాయి॥



16. దీన చింతామణీ సాయినాథ ప్రభో
ఆర్త రక్షామణీ శిరిడినాథ ప్రభో ॥సాయి॥
17. దీనులపాలిటి కామధేనువు నీవు
భీరుల పాలిటి కన్నతండ్రివి ప్రభో ॥సాయి॥
18. నీ భక్తులము మేము ఓ సాయినాథ నీ
పాదముల బడితిమి శిరిడినాథ ప్రభో ॥సాయి॥
19. సాయి సాయి యనుచు మొరపెట్టుచుంటిమి
మామొరలు వినపడవ శిరిడినాథ ప్రభో ॥సాయి॥
20. దీన జనులము మేము ఓ సాయినాథా
నీవె దిక్కువుమాకు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
21 ఆర్తులము మేమయ్య ఓ సాయినాథా
నీవారమేనయ్య శిరిడినాథ ప్రభో ॥సాయి॥
22. నీదరికి జేరితిమి ఓ సాయినాథా
మమ్ము వదలకుమయ్య శిరిడినాథ ప్రభో ॥సాయి॥
23. భోగ భాగ్యములేవి మేమడుగలేదయా
ముక్తి మార్గముదెల్పు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
24. సంసార సంద్రాన మునిగి తేలుదుమయ్య
మము వొడ్డుయెక్కించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥

25. సంసార సర్పమూ మము కాటువేసెను
విషము హరియించి మము బ్రతికించుమో ప్రభు ॥సాయి॥
26. సంసార సర్పము మము మ్రింగుచున్నది
రక్షించు రక్షించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
27. సంసారమను ఊబి జిక్కుకుంటిమి సాయి
మము వెలికి రప్పించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
28. అజ్ఞానమును బాపి సుజ్ఞానులను జేసి
మము ముక్తులనుజేయి శిరిడినాథ ప్రభో॥సాయి॥
29. అజ్ఞానమను త్రాడు మము కట్టివేసెను
ఆ ముడిని విడిపించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
30. నీ బోధ వినిమేము ధన్యులమైతిమి
మా భాగ్యమును చెప్పలేము సాయి ప్రభో॥సాయి॥
31. జ్ఞాన మొసగుదువని నీదరికి జేరితిమి
మమ్ము కరుణించుమో శిరిడినాథ ప్రభో ॥సాయి॥
32. మంత్ర తంత్రములేల ఓ సాయినాథా
తీర్థ యాత్రలుయేల శిరిడినాథ ప్రభో ॥సాయి॥



33. వేద వేద్యుడవని ఎల్లరము నమ్మితిమి
నీనామ జపములే చేయుచుంటిమి ప్రభు ॥సాయి॥
34. నీ నామజపములే చాలును ఓసాయి
ముక్తికి మార్గమౌ శిరిదినాథా ప్రభో ॥సాయి॥
35. తల్లి దండ్రియు నీవె ఓ సాయినాథా
గురువు దైవము నీవె శిరిడినాథ ప్రభో ॥సాయి॥
36. మా సర్వమూ నీవె ఓ సాయినాథా
వేరుగతిలేదయా శిరిడినాథ ప్రభో ॥సాయి॥
37. అద్వైత మార్గంబు అందించుమో సాయి
మరుజన్మ లేకుండ జేయి సాయి ప్రభో ॥సాయి॥
38. ఆ దత్త దేవుడే ఈ శిరిడినాధుడను
భక్తులను కాపాడుమయ్య సాయి ప్రభో ॥సాయి॥
39. సాయినాధుని మీద చాలీస వ్రాసితిని
భక్తితో పాడరె శ్రద్ధతో వినరె ॥సాయి॥
40. సాయినాధుడు యిచ్చు సిరిసంపదలను,
కైవల్యపదమిచ్చి కాపాడు నిజము ॥సాయి॥



## సాయి మానసిక షోడశ పూజ

ధ్యానంబు నేజేతు ఓ సాయినాధా!
ఆ వాహనము జేతు ఓ శిరిడి నాధా!
ఆసనం నేనిత్తు ఓ సాయినాధా!
అర్ఘ్యంబునేయిత్తు ఓ శిరిడి నాధా!
పాద్యంబు నేయిత్తు ఓ సాయినాధా!
ఆచమనమేయిత్తు ఓసాయినాధా!
వస్త్రంబు లేదెత్తు ఓ శిరిడి నాధా!
పుష్పంబునీకిత్తు ఓ సాయినాధా!
ధూపంబునేయిత్తు ఓ శిరిడి నాధా!
దీపంబు వెలిగింతు ఓ సాయినాధా!
ఆచమన మిత్తును ఓ శిరిడినాధా!
నైవేద్యమును బెడుదు ఓ సాయినాధా!
నే ప్రదక్షిణజేతు ఓ సాయినాధా!
దండంబునే బెడుదు ఓ శిరిడి నాధా!
నీ పూజ జేసితిని ఓ సాయినాధా!
నీ దయ గురిపించు ఓశిరిడి నాధా!

* * *



**ధూప్ ఆరతి సా॥ గం॥ 6.00 ని.లకు)**

## శ్రీసాయిబాబా ప్రార్థనాష్టకమ్

**(మరాఠీలో దాసుగణ ప్రణీతము)**

1. శాంతచిత్తా మహాప్రజ్ఞా సాయినాధా దయాధనా
దయాసింధో సత్యస్వరూప మాయాతమవినాశనా ॥
2. జాత గోతాతీతా సిద్ధా అచింత్యా కరుణాలయా
పాహిమాం పాహిమాం నాథా శిరిడి గ్రామనివాసియా ॥
3. శ్రీ జ్ఞానార్క జ్ఞానదాత్యా సర్వమంగళ కారకా
భక్త చిత్త మరాళా హే శరణాగత రక్షక ॥
4. సృష్టికర్తా విరించీ తూ పాతాతూ ఇందిరాపతీ
జగ్రతయాలయానేతా రుద్రతో తూచ నిశ్చితీ ॥
5. తుజవీణే రితాకోఠే ఠావనాయా మహీవరీ
సర్వజ్ఞతూ సాయినాధా సర్వాంచ్యా హృదయాంతరీ ॥
6. క్షమా సర్వపరాధాంచీ కరానీ హేచీమాగణే
అభక్తి సంశయాచ్యాత్యాలాటా శీఘ్రునివారిణే ॥
7. తూధేను వత్సమీతాన్హే తూ ఇందుచంద్రకాంత మీ
స్వర్నదీరూప త్వత్పాదా ఆదరేదాసహో సమీ ॥
8. ఠేవ ఆతా శిరీమాజ్యా కృపేచాకర పంజర
శోకచింతా నివారావీ గణూహా తవకింకర

**జయ జయ సాయి సద్గురు పరమాత్మ సాయి**

## ఆరతి
### (మరాఠీ రచన)

ఆరతి సాయిబాబా – సౌఖ్యదాతార జీవా – చరణర జాతలీ
ద్యావ దాసా విసావా। భక్త విసావా

జాళునియా ఆనంగ। స్వస్వరూపీ రాహే దంగ
ముముక్షు జనదావీ । నిజడోలా శ్రీరంగ ॥డోళా॥ ఆ॥

జయ మనీ జైసా భావ । తయాతైసా అనుభావ
దావిసీ దయాఘనా । విసీ తుఫీ హీ మావ ॥తుఫీ॥ఆ॥

తుమచే నామ ధ్యాతా । హరే సంస్కృతీ వ్యధా
అగాధ తవకరణీ । మార్గ దావిసీ అనాధా ॥దావి॥ఆ॥

కలియుగీ అవతార । సగుణ పరబ్రహ్మా సాచార
అవతీర్ణ 'ఝూలాసే । స్వామీ దత్తదిగంబర ॥దత్త॥ఆ॥

ఆతా దివసా గురువారీ । భక్త కరీలి వారీ
ప్రభుపద పహావయా। భవభయోఁనివారీ ॥భయో॥ఆ॥

మాఝా నిజద్రవ్యదేవ। తవచరణరజ సేవా
మాగణే హేచి ఆతా। తుహ్మా దేవాధిదేవా ॥దేవా॥ఆ

ఇచ్చితా దీనచాతక । నిర్మలతోయ నిజసూఖ
పాజవే మాధవాయా। సంభాళ ఆపూళీభాక ॥ఆపూ॥ఆ॥



## శేజ్ ఆరతి (రా॥ గం॥ 10.00 ని.లకు)

(గంధము పూయరుగా.... అను త్యాగరాజ కీర్తన స్ఫూర్తితో)

తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా
తళతళ మెరిసెడి కన్నుల సాయికి
తలచిన నిలచుచు పలికెడి స్వామికి ॥తిలకము॥

వలువలు గట్టరుగా బాబాకు వలువలు గట్టరుగా
వలవలమనగని మానముగాచెడి
బలమగు సాయికి బంగరు స్వామికి ॥తిలకము॥

హారతులెత్తరుగా కర్పూర హారతులెత్తరుగా
ఎరుగక అలసట అడుగున నడుగిడి
బరువని తలవక వరమిడు సాయికి ॥తిలకము॥

జోలలు పాడరుగా బాబాకు జోలలు పాడరుగా
చెలిమిని నైవేద్యము గొని ఆపై
కొలువై ఊయలలూగే స్వామికి ॥జోలలు॥



## శ్రీసాయినాథుని ఏకాదశ సూత్రములు

1. శిరిడీ ప్రవేశమే సర్వ దుఃఖ పరిహారము
2. ఆర్తులయిననేమి, నిరుపేదలైననేమి, ద్వారకామాయి ప్రవేశ మొనరించినంతనే సుఖ సంపదలందగలరు.
3. ఈ భౌతిక దేహానంతరము సైతము నేనప్రమత్తుడనే.
4. నా భక్తులకు రక్షణము నా సమాధి నుండియే వెలువడును.
5. సమాధినుండియే నేను సర్వ కార్యములు నిర్వహింతును.
6. సమాధినుండి నా మానుష శరీరము మాటలాడును.
7. నన్నాశ్రయించు వారిని, నన్ను శరణుజొచ్చిన వారిని నిరంతరము రక్షించుటయే నా కర్తవ్యము.
8. నాయందెవరి దృష్టి గలదో, వారియందు నాయొక్క కటాక్షము గలదు.
9. మీ భారములను నాపై బడవేయుడు, నేను మోసెదను.
10. నా సహాయమును గాని, సలహాను గాని కోరినచో తత్‌క్షణమే యొసంగెదను.



11. నా భక్తుల గృహములయందు "లేమి" యను శబ్దము పొడసూపదు.

ఓంశాంతిః శాంతిః శాంతిః

ప్రతిపూట ఆరతి తరువాత........

## మంగళం

శ్లో ॥ మంగళం సాయినాథాయ మహిమాన్విత రూపయే
శిరిడీపురి నివాసాయ దీనరక్షాయ మంగళం

**సచ్చిదానంద సద్గురు సాయినాధ్ మహారాజ్‌కి జై**

**రాజాధిరాజ యోగి రాజ పరబ్రహ్మసాయినాధ్ మహారాజ్**

**నైవేద్యం** : ఒక చిన్నగ్లాసు నీటిలో 4 చెంచాలు పాలు కలపండి. అదే సాయికి తీర్థం. ఒక పండు గాని, కొబ్బరికాయ గాని, కొద్దిగా చక్కెరగాని నైవేద్యం పెట్టవచ్చును. ఓం ప్రాణాయ స్వాహా.... అని కూడ అనక్కరలేదు. సద్గురు సాయినాధా ఈ తీర్థ ప్రసాదములు స్వీకరించి నా ప్రార్థన మన్నించి అందరూ ఆనందంగా ఉండునట్లు అనుగ్రహించుము ప్రభూ! అనండి. బాబా అనుగ్రహం మీకు తప్పక కలుగుతుంది.